జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 6-2-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 239 పేజీలు: 4 వెల : రూ.7



# ఆదాయం సరే.. ఖర్చుల లెక్కేంటి?

* ఈ ఏడాది రథసప్తమికి ఆదిత్యుని ఆదాయం రూ.70లక్షలు
* గత ఏడాదికన్నా రూ.20లక్షలు ఎక్కువే
* వంద రూపాయలు దర్శనంతో రూ.17.72 లక్షలు
* రాష్ట్ర పండుగ అయినా కాసులు విదల్చని ప్రభుత్వం
* దేవస్థానం, నగరపాలక సంస్థ, తదితర నిధులు వినియోగం


**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5 (వార్త):** ఈ ఏడాది రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా కూటమి ప్రభుత్వం ప్రకటించి.. పెద్ద ఎత్తున ఉత్సవం నిర్వహించింది. ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున నిధులు వినియోగించింది. అరసవల్లి జంక్షన్ నుంచి సింహద్వారం వరకూ పెద్ద ఎత్తున లైటింగ్, తదితర ఏర్పాట్లు చేసింది. ఇంద్రపుష్కరిణి చుట్టూ, ప్రధాన రహదారిలో క్యూలైన్లు, ఎండ తగలకుండా టెంట్లు, తదితర సదుపాయాలు కల్పించింది. చరిత్రలో నిలిచిపోయేలా ఉత్సవ ఏర్పాట్లు ఘనంగానే నిర్వహించింది. పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతో పాటు ఒకపక్క ఆర్ట్స్ కళాశాల మైదానంలో రెండు రోజులు పాటు సాంస్కృతిక ప్రదర్శనలు, మరోపక్క రాష్ట్ర స్థాయిలో క్రీడాపోటీలు ఏర్పాటు చేసింది. లేజర్ షో, క్రాకర్స్ మోతతో నగరం దద్దరిల్లేలా చేసింది. రథసప్తమి సందర్భంగా సుందరీకరణ పేరిట అప్పటికప్పుడు డే అండ్ నైట్ జంక్షన్ నుంచి ఏడు రోడ్ల జంక్షన్‌లో ఉన్న పాత డివైడర్‌ను కొట్టేసి కొత్త నిర్మాణాలు చేపట్టారు. పెద్ద ఎత్తున పెరిగిన చెట్లను కొట్టేసి కొత్త మొక్కలు నాటారు. రథసప్తమి వేడుకలకు సైతం లక్షలాది భక్తజనం తరలివచ్చారు. సిక్కోలు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించామని నేతలు సైతం ప్రెస్‌మీట్లు పెట్టి గొప్పగా చెప్పుకున్నారు. రథసప్తమికి ఉచిత దర్శనం క్యూలైన్లు కన్నా రూ.100, రూ.300, రూ.500 దర్శనాల క్యూలైన్లు కిటకిటలాడాయి. ఇంతాచూస్తే రథసప్తమి వేడుకలకు రూ.70 లక్షలు మాత్రం ఆదాయం వచ్చిందట. గత ఏడాది కన్నా రూ.20 లక్షలు ఎక్కువ వచ్చిందని దేవదాయ శాఖాధికారులు లెక్కలు చెబుతున్నారు. ఆదాయం వచ్చిందని లెక్క చెబుతున్న అధికారులు.. ఖర్చుల లెక్క మాత్రం బహిర్గతం చేయడంలో వెనుకంజ వేస్తున్నారు. దీని వెనుక ఆంతర్యమేమిటో మరి.. దేవస్థానం అధికారులకే తెలియాలి. ఈ మూడు రోజుల ఉత్సవాలకు ఎంత ఖర్చు అయింది.. సూర్య జయంతికి ఎంత వ్యయం చేశారో ప్రజలు తెలియజేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.


### ఆదాయం వివరాలిలా..

రథసప్తమి సందర్భంగా వచ్చిన ఆదాయంపై బుధవారం అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. వంద రూపాయలు క్యూలైన్ నుంచి రూ.17.72 లక్షలు, రూ.300 టికెట్ల నుంచి రూ.12.10లక్షలు, క్షీరాభిషేకం టిక్కెట్ల నుంచి రూ 14.97 లక్షలు జమ అయింది. అలాగే లడ్డు ప్రసాదం నుంచి 27. 63 లక్షలు, పులిహోర ప్రసాదం కింద రూ.2.25లక్షలు, కేశఖండన నుంచి రూ.44 వేలు వచ్చింది. డొనేషన్లు మాత్రం గత ఏడాది కంటే తగ్గింది. అయితే హుండీల ఆదాయం ఇంకా లెక్కించలేదు. ఇది లెక్కిస్తే మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

## దివ్యాంగ యువతిపై అత్యాచారం

**శ్రీకాకుళం క్రైం/పలాస, ఫిబ్రవరి 5 (వార్త):** పలాస మండలంలో దివ్యాంగ యువతిపై ఓ వ్యక్తి నెలలుగా అత్యాచారానికి పాల్పడుతున్నారు. ప్రస్తుతం ఆ యువతి గర్భం దాల్చడంతో ఈ విషయం బయటకు వచ్చింది. అయితే గ్రామానికి చెందిన కొందరు బాధితురాలి కుటుంబ సభ్యులతో రాజీ ప్రయత్నాలు చేస్తున్నట్టు ఆనోటా ఈనోటా పాకింది. ఆమెకు కొంత మొత్తం ఇచ్చి రాజీ చేసి ఈ వ్యవహారం బయటకు పొక్కకుండా కొందరు పెద్ద మనుషులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషయమై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు చెబుతున్నారు.





## వేడుకలు.. సక్సెస్

* అధికారుల కృషి అభినందనీయం
* స్వామి వారిని లక్షా 20వేలు మంది దర్శించుకున్నారు
* వచ్చే ఏడాది మరింత ఘనంగా ఉత్సవాలు
* కేంద్ర, రాష్ట్ర మంత్రుల సహకారం
* శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5 (వార్త):** ఆరోగ్య ప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయంలో రథసప్తమి వేడుకలు ఈ ఏడాది పెద్ద ఎత్తున విజయవంతమైంది.. అధికారుల కృషి అభినందనీయం.. ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది లక్షా 20వేల మందికిపైగా భక్తులు వచ్చి సూర్యనారాయణస్వామిని దర్శించుకున్నారు.. వచ్చే ఏడాది మరింత ఘనంగా ఉత్సవాలు చేస్తాం.. అని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది రథసప్తమి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా మూడు రోజులు పాటు నిర్వహించాలని సూచించిందన్నారు. ఆ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడి కృషితో ఇది సాధ్యమైందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ దేవాలయానికి సర్వాంగ సుందరంగా తయారు చేస్తామన్నారు. ప్రసాదం స్కీం కింద డిపిఆర్ కూడా తయారైందని ఈ స్కీం ద్వారా రాష్ట్ర పర్యాటక కేంద్రాలుగా అందరూ దర్శించుకునే విధంగా అరసవెల్లి పుణ్య క్షేత్రం, శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రం రూపురేఖలు మారుతాయని చెప్పారు. నగరాన్ని మరింతగా సుందరీకరణ చేస్తామని, దీనికి ప్రజల సహకారం అవసరమన్నారు. పోలీస్, రెవెన్యూ, దేవదాయ, నగరపాలక సంస్థ, తదితర శాఖల సహకారం మరువలేనిదన్నారు. చిన్న చిన్న పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని వచ్చే ఏడాది ఈ ఉత్సవాలు మరింత ఘనంగా నిర్వహిస్తామని గొండు శంకర్ తెలిపారు.

## కంటి శస్త్రచికిత్సలకు 28 మంది ఎంపిక

**పొందూరు, ఫిబ్రవరి5 (వార్త):** మండలంలోని రాపాక గ్రామంలో విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 28మందిని కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఈ శిబిరంలో పలు గ్రామాలకు చెందిన 78మందికి కంటిపరీక్షలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు బలగ శంకర్‌భాస్కరరావు, శ్రీను పాల్గొన్నారు.





## వంగర ఎంఈఓ-2గా ఖండాపు జగదీశ్వరి

**వంగర, ఫిబ్రవరి 5(వార్త):**వంగర మండల (అదనపు)విద్యాశాఖ అధికారి-2గా ఖండాపు జగదీశ్వరి బాధ్యతలు చేపట్టారు. ఐదారేళ్లుగా ఇక్కడ మండల విద్యా శాఖాధికారిగా, రెండేళ్లుగా ఎంఈఓ-2గా పనిచేసిన వై.దుర్గారావు నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. జగదీశ్వరి గతంలో రాజాం మండలం గురవాం కేజీబీవీ స్పెషలాఫీసర్‌గా, వంగర మండలంలోని అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా పనిచేశారు. రేగిడి మండలం కందిశ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్సి సిబ్బంది ఆమెకు పుష్ప గుచ్చం అందజేసి దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.







## చెరువు ఆక్రమణలపై ఉదాసీనత ఎందుకో..!

**-ఆర్డీవో ఆదేశాలూ బేఖాతర్**

**-పట్టించుకోని రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు**

**-పేదలకు ఒక రూల్...**

**రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మరో రూల్**

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 5(వార్త):** ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించడం కింద స్థాయి ఉద్యోగుల కర్తవ్యం. అయితే నౌపడ సచివాలయం ఉద్యోగులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తుంటారు. మండలం నౌపడలో లచ్చయ్య ఒడ్డు చెరువు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకున్నారని, ఇల్లు పట్టాలు ఇచ్చారని ప్రభుత్వ స్థలం ఆక్రమించుకోవడంతో డ్రైనేజీ సమస్య తలెత్తిందని జనవరి 20వ తేదీన స్పందనలో గ్రామానికి చెందిన అనపాన నగేష్ ఫిర్యాదు చేశారు. స్పందనలో ఫిర్యాదు మేరకు జనవరి 31వ తేదీన టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలు తొలగించి బోర్డు ఏర్పాటు చేయాలని స్థానిక రెవెన్యూ, పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఆర్డీవో ఆదేశాలతో మరుసటి రోజు జనవరి ఒకటో తేదీన పేదలకు కేటాయించిన ఇల్లు స్థల పొజిషన్లను రద్దుచేసి ఆ స్థలం మొత్తం జెసిబి తో చదును చేసి ప్రభుత్వ స్థలమని బోర్డు ఏర్పాటు చేశారు. అంతవరకు బాగానే ఉన్నా చెరువును ఆక్రమించిన రియల్ ఎస్టేట్ వ్యాపారుల పై వారం రోజులు కావస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోలేదు. చెరువు స్థలం ఆక్రమణకు ఏ మేరకు గురైందో అన్న సర్వే కూడా చేయలేదు. సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు.

## తైక్వాండో పోటీల్లో ఇచ్ఛాపురం క్రీడాకారుల ప్రతిభ



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 5(వార్త):** కాకినాడ జేఎన్టీయూ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫస్ట్ ఎన్టీఆర్ మెమోరియల్ టైక్వాండో ఛాంపియన్షిప్ లో ఇచ్ఛాపురం విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్షిప్ థర్డ్ ప్లేస్ కైవసం చేసుకున్నారు. సబ్ జూనియర్ విభాగంలో జి.హర్షిణి గోల్డ్ మెడల్, పిలక లాస్యన్ రెడ్డి సిల్వర్ మెడల్, యశ్విత సిల్వర్ మెడల్, కృతజ్ఞ, సిల్వర్ మెడల్స్ దక్కించుకోగా మనీష్, మోహిత్, మోక్ష, శ్రీవల్లి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు. క్యారెట్ విభాగంలో సిహెచ్ జాహ్నవి సిల్వర్ మెడల్, పి దమయంతి, ఎండి నూరుద్దీన్, పి విజ్ఞాన్ వంశీ బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు. జూనియర్ విభాగంలో సిహెచ్ గిరి ,ఏ రేవంత్, ఎన్ భగవాన్, గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు మరియు టి జీవన్ కి సిల్వర్ మెడల్ దక్కింది సీనియర్ విభాగంలో ఏ భువనేశ్వరి గోల్డ్ మెడల్,ఎస్ లక్ష్మణరావు ఎస్ గణేష్ కుమార్ లకు పేరా విభాగంలో గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. పుంసే విభాగంలో పాలకొండ గేహన శ్రీ , బెస్ట్ పోమ్సే ప్లేయర్ అవార్డు దక్కింది, అన్నపూర్ణ భువనేశ్వరి మరియు పిలక సత్య శ్రీ గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగింది.

సీనియర్ ప్లేయర్సీనియర్ ప్లేయర్ జి జ్యోతిష్ రెడ్డికి బెస్ట్ రిఫరీ అవార్డు దక్కింది. ఈ విజయం సాధించిన క్రీడాకారులు కు స్థానిక సూరంగి రాజా మైదానంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి మరియు కౌన్సిలర్ ప్రతినిధి పిలక విజయభాస్కర్ రెడ్డి, కాళ్ల దిలీప్ , బత్తిన కృష్ణయ్య ఎల్ సి రావు , గ్రౌండ్ కమిటీ మెంబర్ వెంకట్ రమణ ,చాట్ల లోహి దాస్ గవర్నమెంట్ హై స్కూల్ ఎస్ఎంసి చైర్పర్సన్ ఆసి లత తల్లిదండ్రులు అభినందించారు.

## 10న నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

**-విద్యార్థులకు మాత్రలు వేయించాలని**

**కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం**

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5(వార్త):** జిల్లాలోని అన్ని అంగన్వాడీ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లోని విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఈ నెల 10న పక్కాగా వేయించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. ఈ మాత్రలు తీసుకోవడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంఘాలు భాగస్వాములు కావాలన్నారు. ఈ నెల 10న డీ-వార్మింగ్ డే, 17న మాప్ అప్ డే కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు విజయవంతం చేయాలన్నారు. 17వ తేదీన మాప్ అప్ కార్యక్రమంలో వివిధ కారణాల రీత్యా మాత్రలు వేసుకోని వారిని గుర్తించి ఆరోజు మాత్రలు వేయించడం జరుగుతుందని వివరించారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో 1 నుంచి రెండేళ్ల వరకు పిల్లలకు సగం మాత్ర, 3 నుంచి 19 ఏళ్ల వరకు గల విద్యార్థులతో పాటు పాఠశాలలకు వెళ్లని పిల్లలకు అంగన్వాడీ కార్యకర్తలు ద్వారా మాత్రలు వేయించాలన్నారు. ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం తర్వాత ప్రతి విద్యార్థికి ఒక మాత్రను వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తల సమన్వయంతో నమిలి తినిపించాలని పేర్కొన్నారు. అలాగే చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు మాత్రలు పంపిణీ చేసేందుకు ఆయా పీహెచ్సీల్లో సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ చిన్నారులు, విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 4,46,982 మందికి మాత్రల పంపిణీ చేయాల్సి



ఉండగా, ఐదు లక్షలకు పైగా మాత్రలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, డిఎంహెచ్ఓ టీవీ బాలకృష్ణ, ఐసిడిఎస్ పీడి బి.శాంతి శ్రీ, డీఈఓ తిరుమల చైతన్య, డీపీఎంవో బి.రవీంద్ర, డెమో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ బడ్జెట్ కాపీల దహనం

**పలాస, ఫిబ్రవరి 5(వార్త):** కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ రైతాంగ వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా బుధవారం మాకన్నపల్లిలో బడ్జెట్ కాపీలను ఆంధ్రప్రదేశ్ జీడి రైతు సంఘం ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్లో ప్రతిపాదనలు తగ్గించడం, కొత్త సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జీడి పంటను కేంద్ర పంటల జాబితాలో చేర్చి మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు తెప్పల అప్పలస్వామి, గేదెల నీలకంఠం, సంఘ సభ్యులు బత్తిన ప్రసాద్, తెప్పల రాజు, జుత్తు వరలక్ష్మి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు వంగరలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**వంగర, ఫిబ్రవరి 5(వార్త):** వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ హై స్కూల్లో ఈనెల 6వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సాదెం వెంకటరమణ బుధవారం తెలిపారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారిచే స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో, జిల్లా ఆంధత్వ నివారణ సంస్థ విజయనగరం వారి సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సాదెం వెంకటరమణ తెలియజేశారు. ఈ సదవకాశాన్ని పరిసర గ్రామ ప్రజలు యావన్మంది వినియోగించుకోవాలని కోరారు.



## మార్చి 8న జాతీయ లోక్ అదాలత్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5(వార్త):** రానున్న లోక్ అదాలత్‌ను ప్రజలు ఉపయోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జూనైద్ అహ్మద్ మౌలానా కోరారు. మార్చి 8న జరిగే ఈ అదాలత్ లో ప్రజలు సివిల్, క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవడానికి చక్కటి అవకాశం అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి న్యాయ సేవాధికార సంస్థ ఆర్.సన్యాసి నాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**పలాస, ఫిబ్రవరి 5(వార్త):** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా జీవించే అవకాశం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. బుధవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో పలు వార్డులు పర్యటించారు. ఇందులో భాగంగా 13 వ వార్డు తిలక్ నగర్లో రోడ్డు స్వీపింగ్ పనులను పరిశీలించి, పలాస ప్రభుత్వ ఆసుపత్రి, పరిసర ప్రాంతాల్లో ఉన్న పారిశుధ్యం పై సమీక్షించారు. పలాస 24 వ వార్డు కేటి రోడ్డు ఇందిరా చౌకు వద్ద గల డంపర్ బిన్ లో గల గార్బేజ్ ను కాంపాక్టర్ వాహనం తో తొలగించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలాస వద్ద, మొగిలిపాడు రోడ్డు పక్కన గల పిచ్చి మొక్కలను తొలగించే పనులను చేయించారు. 13వ వార్డు న్యూ కాలనీ ప్రజలను చెత్తాచెదారం రోడ్ల పైన వేయకుండా చెత్త బండ్లు వచ్చేటప్పుడు వారికి ఇవ్వాలని అవగాహన కల్పించారు. కాశీబుగ్గ పాత బస్టాండ్ రోడ్లో గల అన్న క్యాంటీన్" డైలీ ఇన్స్పెక్షన్స్ లలో భాగంగా ఉదయం టిఫిన్ సమయంలో తనిఖీ చేసి, క్వాలిటీని చెక్ చేసి, అక్కడున్న లబ్ధిదారుల వద్ద నుండి అభిప్రాయాలను సేకరించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## నెమలి కొండపై భీష్మ ఏకాదశి ఏర్పాట్లు



**పలాస, ఫిబ్రవరి 5(వార్త):** పలాసలోని నెమలి కొండపై ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శనివారం భీష్మ ఏకాదశి నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ కొండపై వేంచేసి ఉన్న కలియూగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వర స్వామి వారికి పూజా కార్యక్రమాలు, అన్నవితరణ కార్యక్రమాలు ఆ రోజున నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. భక్తులందరూ విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## కళాను పరామర్శించిన పలువురు ఎమ్మెల్యేలు







**వంగర, ఫిబ్రవరి 5(వార్త):** రాష్ట్ర టీడీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర టీడీపీ పార్టీ మాజీ అధ్యక్షులు, పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ హోం మంత్రి చీపురు పల్లి ఎమ్మెల్యే కళావెంకటరావును బొబ్బిలి, విజయనగరం, పార్వతీపురం ఎమ్మెల్యేలు బేబీ నాయన, అదితి గజపతి రాజు,బోనెల విజయ చంద్ర, శ్రీకాకుళం మాజీశాసన సభ్యురాలు గుండ లక్ష్మీ దేవి లు పరామర్శించారు.

బుధవారం రేగిడి గ్రామంలో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు నివాసం వద్ద సోదరుడు కిమిడి సత్యన్నారాయణ నాయుడు అకాల మరణాన్ని చింతిస్తూ పరామర్శించారు. అనంత రం వీరు కిమిడి సత్యన్నారాయణ నాయుడు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

## మహా కుంభమేళాకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5(వార్త):** మహాకుంభమేళాకు ప్రత్యేక బస్సులను వేస్తున్నట్టు శ్రీకాకుళం 2వ డిపో డిపో మేనేజర్ తెలిపారు. ప్రయాణికుల నుంచి వస్తున్న స్పందన మేరకు ఈ నెల 12న రాత్రి గం.08.00లకు శ్రీకాకుళం బస్ స్టేషన్ నుంచి బయలుదేరే విధంగా, మరొక కొత్త సూపర్ లగ్జరీ బస్సును 7 రోజులు 7 క్షేత్రాలను దర్శింప చేసే విధంగా యాత్రను రూపొందించామన్నారు. ఈ యాత్రలో ప్రయాణికులకు మధ్యాహ్నం భోజనం, ఉదయం, రాత్రి అల్పాహారం ఏర్పాటు చేశామన్నారు. ఇంకనూ ఈ బస్సులో 20 సీట్లు ఖాళీగా ఉన్నవి. ఈ ప్రత్యేక బస్సుకి ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించామని తెలిపారు. పూర్తిగా బస్సు బుక్ చేసుకున్నవారి ఇంటి వద్దకే బస్సు పంపిస్తామన్నారు. మనిషి ఒక్కంటికి సూపర్ లగ్జరీ టిక్కెట్ రూ.9,500లుగా నిర్ణయించామన్నారు. మరిన్ని వివరాల కొరకు డిపో మేనేజరు, శ్రీకాకుళం 2వ డిపో : 9959225609. అసిస్టెంట్ మేనేజరు (ట్రాఫిక్) 7382917289,అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాకుళం-1:- 7382921647 సూపర్వైజర్:7382921810 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ప్రయాణికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పంచుకోవలసినదిగా కోరారు.

## జాతీయ స్థాయి ఉపాధ్యాయ సదస్సుకు ఖగపతి



**మందస, ఫిబ్రవరి 5(వార్త):** మందస మండలంలోని భేతాళపురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కీలు ఖగపతి జాతీయ స్థాయి ఉపాధ్యాయ సదస్సు, శిక్షణా కార్యక్రమానికి ఎంపికయ్యారు. రాష్ట్ర విభజనకు ముందు ఉపాధ్యాయునిగా ఎంపికై ప్రస్తుతం తెలంగాణలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మన ఉద్దాన ప్రాంత గ్రామమైన మందస మండలం భేతాళపురానికి చెందిన కీలు ఖగపతి మాస్టారును ఈ నెల 6 నుండి 20 వ తేది వరకు ఢిల్లీలో "నూతన విద్యా విధానం-2020లో తోలుబొమ్మల పాత్ర" అనే అంశంపై జరిగే జాతీయ స్థాయి సదస్సు శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ తమ రాష్ట్రం తరపున ఎంపిక చేయడం జరిగింది. ఉద్దాన ప్రాంతానికి చెందిన వ్యక్తి జాతీయస్థాయి సదస్సుకు ఎంపికవ్వడంపై ఉద్దాన ప్రాంత వాసులు, విద్యావేత్తలు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జాతీయస్థాయిలో మన ఖగపతి మాష్టర్ మరొక విజయం

రేపటి నుంచి న్యూఢిల్లీలో సుమారుగా 15 రోజులు పాటుగా జరిగే "నూతన జాతీయ విద్యా విధానం-2020 కి అనుగుణంగా విద్యలో తోలుబొమ్మల పాత్ర అనే అంశంపై న్యూఢిల్లి లో జరిగే జాతీయ స్థాయి సదస్సు శిక్షణా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తరుపున ఎంపికైన కేవలం 9 మంది ఉపాధ్యాయుల్లో మన గ్రామానికి చెందిన కీలు ఖగపతి మాస్టారు ఉండడం జాతీయస్థాయిలో మన గ్రామానికే పెద్ద గర్వకారణం. అదేవిధంగా ఖగపతి మాష్టర్ ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి మన గ్రామానికి మంచి పేరు తెస్తారని స్థానికులు కోరారు.

## సన్యాసిపుట్టుగ వీవోఏపై దర్యాప్తు




**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 5(వార్త):** సన్యాసి పుట్టుగ గ్రామ సంఘం వివో ఎ పై కేశపురం ఎంపీటీసీ మసూపత్రి చక్రవర్తి రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పి డి ఆర్ డి ఎ ఆదేశాల మేరకు విచారణ అధికారిగా ఏరియా కోఆర్డినేటర్ సిహెచ్ రామ్మోహన్ రావు విచారణ చేపట్టారు.

ప్రస్తుతం పని చేస్తున్న ఎం.ఈశ్వరి ప్రాజెక్ట్ నుంచి గౌరవ వేతనం రూ.10000లు రావడం లేదని , సంఘాల వద్ద లంచాల వసూలు చేస్తుందని, తనకు ఇష్టం వచ్చిన వారికి రుణాలు మంజూరు చేస్తుందని, అందరూ వివో వి లెవలే గౌరవ వేతనం రానప్పుడు ఆమెకు ఎందుకు ప్రభుత్వం పనులు చెబుతుందని ఆవిడ ఎందుకు కొనసాగిస్తున్నారని, ఆవిడకు పదివేల రూపాయలు జీతం అయిన ఇవ్వాలి లేదా, ఆమెను తొలగించాలి అని పిర్యాదు చేసారు.ఎంపీటీసీ ఇచ్చిన ఫిర్యాదులు ఉన్న ఆరోపణలపై విచారణ అధికార సమక్షంలో సంఘ సభ్యులు లీడర్లు అందరు ఈ ఫిర్యాదులో పేర్కొన్న అంశాలన్నీ కూడా నిరాధారమైనవని, ఎం ఈశ్వరి అనే వివో ఏ కాకుండా ప్రభుత్వం నుంచి 2019 తర్వాత రిజిస్టర్ కాబడిన గ్రామ సంఘాలకు గ్రామ సంఘ సేవ రుసుము పదివేల రూపాయలు రావడం లేదని, మిగతా మండలాలలో కనీసం గౌరవ వేతనం లేకపోయినప్పటికీ మన ఇచ్ఛాపురం మండలంలో ఏడు మంది విఓఏలకు గ్రామ సంఘం ఆదాయం పెంచి 5000/- రూపాయల గౌరవ వేతనం మంజూరు చేయడం జరుగుతుందని గాని ఇక్కడ పని చేస్తున్న సిబ్బంది ఎవరు కూడా మా వద్ద ఎటువంటి లంచాలు వసూలు చేయట్లేదు అని ఇది కేవలం వ్యక్తిగత ఆరోపణలో కక్షలతో కూడుకున్నది మాత్రమేనని, గతంలో కూడా అనేకమార్లు ఇలాంటి ఫిర్యాదులు ఎంపీటీసీ చేయడం జరిగిందని ఏకగ్రీవంగా గ్రామ సంఘ అధ్యక్షులు జానకమ్మ మరియు సంఘ సభ్యులు అందరూ తీర్మానించారు. ఈ సమావేశంలో ఏపీఎం ఎస్ ప్రసాదరావు, శ్రీనిధి మేనేజర్ కే రాము, సీసీలు డి లక్ష్మి డి మోహన్ రావు, గ్రామ సంఘాల లీడర్లు సంఘ సభ్యులు పాల్గొన్నారు. అలాగే తులసిగాం, బలరాంపురం స్త్రీనిధి రుణాలు బకాయిపై రికవరీ డ్రైవ్ చేపట్టారు.

## ఫ్రైడే డ్రైగా గుర్తించాలి

**పలాస, ఫిబ్రవరి 5(వార్త):** ఫ్రైడే డ్రైగా గుర్తించాలిని, చెత్త నుంచి సంపద సృష్టించాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు అన్నారు. బుధవారం పలాస పురపాలక సంఘం కార్యాలయంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టంపై ఘన వ్యర్థాలను తగ్గించడం ప్రధాన ఉద్దేశం గా ప్రభుత్వం వారి నిబంధనలను అనుసరించి శానిటరీ ఇన్స్పెక్టర్ లు , శానిటరీ ఇన్స్పెక్టర్లు, మరియు శానిటరీ సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన నిర్మూలించడం, ఎప్పటికప్పుడు కాలువలను క్లీన్ చేయడం, అన్ని వీధులలో ఓపెన్ డ్రైన్స్ లో ఏంటి లార్వా ఆపరేషన్ చేయించడం, జంట పట్టణాల్లో ఫాగింగ్ చేయడం, మరీ ముఖ్యంగా ఘన వ్యర్థాలను లేకుండా చూడటం మరియు చెత్త నుండి సంపద ను సృష్టించడం, ఫ్రైడే ను డ్రై డే గ పాటించాలని వంటి పలు విషయాలపై వివరించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు , శానిటరీ సెక్రటరీలు, శానిటరీ సూపర్వైజర్లు మరియు మెప్మా సిబ్బందితో కలిపి టీములుగా తయారుచేసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను చైతన్యవంతులు చేయుటకు గాను కమిషనర్ తగు సూచనలు జారీ చేశారు.



## ఎమ్మెల్సీ పీడీఎఫ్ అభ్యర్థిగా విజయగౌరి నామినేషన్



**మందస, ఫిబ్రవరి 5(వార్త):** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరి నామినేషన్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధ్యాపకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్, జిల్లా కార్యదర్శి గున్న రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు అకాడమిక్ సెల్ కన్వీనర్ ఎల్ వెంకటాచలం ,సీనియర్ నాయకులు గొండుమధుసూదనరావు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జగదీష్ బడిత్య దాసరి ఈశ్వరరావు, పి జగన్ మోహన్ రావు తదితరులు మ మందస మండలంలోని జి ఆర్ పురం, సోండిపూడి, కొత్తపల్లి ఉన్నత పాఠశాలలు, మందస ఆశ్రమ పాఠశాల, జి ఆర్ పురం, కేజీబీవీ, మందస ప్రభుత్వ జూనియర్ కళాశాల , సాంఘిక సంక్షేమ కళాశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరెడ్ల విజయ గౌరీ గారు విద్యార్థి నాయకురాలుగా, ఉపాధ్యాయ ఉద్యమ నేతగా విద్యారంగానికి తమ యొక్క సేవలను అందిస్తూ ఉన్నారని, వారి గెలుపు విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయ సంక్షేమానికి తోడ్పాటు ఇస్తుందని తెలిపారు. అధ్యాపక,ఉపాధ్యాయ సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్న అభ్యర్థి విజయ గౌరి కి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. అధికార దర్పానికి దూరంగా ఉన్నారు. సామాన్య ప్రజలలో ఒకరిగా ఉంటున్నారు. కెజిబివి, రెసిడెన్షియల్ పాఠశాలల టీచర్ల సమస్యలు, అప్రెంటీస్ విధానం రద్దు, ఆ సర్వీస్కు పెన్షన్, నోషనల్ ఇంక్రిమెంట్లు, గిరిజన మరియు మున్సిపల్ టీచర్ల సర్వీస్ రూల్స్, ఎయిడెడ్ టీచర్లకు 010 హెడ్ ద్వారా జీతాలు, కాంట్రాక్ట్ లెక్చరర్ల మినిమమ్ టైమ్ స్కేల్, మోడల్ స్కూల్ టీచర్ల సర్వీస్ రూల్స్, ఇలా ప్రతి సమస్య పరిష్కారంలో సంఘాలకు అండగా నిలిచారని, పోరాటాలకు ముందున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ బి తేజేశ్వరరావు, ఎల్ లక్ష్మి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ యర్రం నాయుడు, వసంత , ఎస్ రామారావు, అనిల్ సాల్మన్ రాజు, ఎస్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు డయాలసిస్ యూనిట్లు మంజూరు చేయాలి




**పలాస, ఫిబ్రవరి 5(వార్త):** పలాస ఎమ్మెల్యే గౌత శిరీష విజ్ఞప్తి మేరకు పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్కు మరో రెండు డయాలసిస్ యూనిట్లను ఆంధ్ర మెడికల్ కాలేజీ అలుమ్ని ఆఫ్ నార్త్ అమెరికా (ఏ ఎం సి ఏ ఎన్ ఏ) మంజూరు చేసినట్లు పలాస ఎమ్మెల్యే గౌత శిరీష తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర మెడికల్ కాలేజీకి చెందిన ఎన్ఆర్ఐ వైద్యులకు పలాస కిడ్నీ ఆసుపత్రికి మరో రెండు. డయాలసిస్ యూనిట్లు అందించాలని ఎమ్మెల్యే గౌతు శిరీష గతంలో రాసిన లేఖకు వారు స్పందించారు. ఈ మేరకు కిడ్నీ రీ సెర్చ్ కేంద్రానికి సుమారు రూ. 15 లక్షల వ్యయంతో రెండు డయాలసిస్ యూనిట్లను అందించేందుకు సముఖత వ్యక్తం చేశారు. ఈ నెలాఖరుకల్లా డయాలసిస్ యూనిట్లను అమర్చించ నున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పీరుకట్ల విట్టల్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# భామిని తహసీల్దార్‌పై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు



**భామిని, ఫిబ్రవరి 5(వార్త):** భామిని తహసీల్దార్ కార్యాలయంలో జరిగే అక్రమాలు ఒక్కొక్కటి వెలుగుచూస్తున్నాయి. ఇన్నాళ్లు జరుగుతున్న భాగోతం జరుగుతున్న స్థానికులు నోరు విప్పకపోవడంతో అధికారులు తమకు అందినంత దోచుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో సామాన్యుడికి ఇసుక ఉచిత మాట ప్రక్కన పెడితే రెవెన్యూకు కాసులు కురిపించాయన్నది అందరి నోటా నానుడిగా మారింది. వంశధార నదీపరీవాహక ప్రాంతం ఏ.బి రహదారికి అనువుగా ఉండటం ఆ మాత్రం రాజకీయ పైరవీలు చేసే ఛోటామోటా నేతలు తహసీల్దార్ కు కాస్త ముట్టజెప్పి వారి పని వారు కానిచ్చుకు పోయారు. సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి ఇసుక రీచ్లపై దాడి చేయడం పలువురికి ఫైన్ వేయడం పాలకొండ, భామిని మండలాల్లో జరిగింది. ఇదే అవకాశం అందిపుచ్చుకున్న భామిని రెవిన్యూ అధికారులు ఏ బి రహదారిపై తప్పుడు బిల్లుతో రవాణా చేపడుతున్న ఇసుక లారీ ను అడ్డుకుని 50వేలు రూపాయలు వసూళ్లుకు పాల్పడినట్లు ఆధారాలతో చౌడవరపు గోవిందరావు సోమవారం సబ్ కలెక్టరు నేరుగా ఫిర్యాదు చేశారు. ప్రస్తుత తహసీల్దార్ నీలాపు అప్పారావు ఎన్నికలు ముందు తరువాత ఆయనొక్కడే కావడంతో ఆయన వసూళ్లుకి అంతులేకుండా పోయింది. గత ప్రభుత్వంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో చక్రం తిప్పుతున్న ఉన్నతాధికారి విధేయులుగా ఉన్నవారికి ఎటువంటి ఆధారాలు లేకపోయినా వారికి ఇళ్ళ స్థలాలు అందజేసారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఏకంగా వారికి ఆయన పనిచేసే చోట భామిని మెయిన్ రోడ్డులో నివాస ధ్రువీకరణ పత్రం తయారు చేసే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న ఆయన సొంత కుమారునికి ఏకంగా ఫించన్ అర్హత వర్తింపజేసి ఎటువంటి సందేహం రాకుండా తిరిగి స్వగ్రామానికి బదిలీ చేసి నెల వారీ ఫించన్ గుట్టు చప్పుడుగా అందుకుంటున్నాడు. ఇన్నాళ్లు ఆయన పైరవీలు నోరు మెదపని కార్యాలయ సిబ్బంది కాసింత బయటకి వెళ్లగక్కారు. ఫిర్యాదుపై తహసీల్దార్కు వివరణ కోరేందుకు కార్యాలయంలో సంప్రదించగా తహశీల్దార్ వారం రోజులుగా సెలవులో ఉన్నట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు.



## లోకేష్‌ని కలిసిన కలమట

**కొత్తూరు, ఫిబ్రవరి 5 (వార్త):** శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు మరియు పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి విజయవాడ లో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి రాష్ట్ర విద్యా,ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ని ఉండవల్లి లోని వారి యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా మరియు జిల్లా లోని నియోజకవర్గాల పరిస్థితి గురించి అలాగే జిల్లా అభివృద్ధి గురించి వారితో చర్చించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ తెలిపారు.

## చెత్త రహిత పలాసగా తీర్చిదిద్దాలి

**-పలాస ఏపీఎన్జీవోస్ అధ్యక్షుఏఙ బోనెల గోపాల్ విజ్ఞప్తి**



**పలాస, ఫిబ్రవరి 5(వార్త):** పలాస ఏపీ ఎన్జీవోస్ హోమ్ పరిసరాల పరిశుభ్రతగా ఉంచాలని, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోగల కాశీబుగ్గ పాత బస్టాండ్ సంత మైదానం దరి ఎన్జీవో హోమ్ పరిసరాలు మట్టి చెత్త ఎక్కువగా ఉండడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి వాటిని శుభ్రం చేయాలని, నీటి వసతి కల్పించాలని పలాస ఏపీఎన్జీవోస్ అధ్యక్షులు బోనెల గోపాల్ పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావుకు విజ్ఞప్తి చేశారు . బుధవారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో పత్రం అందజేశారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో గల ప్రజలందరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలిని, చెత్తను విచ్చలవిడిగా రోడ్ల పైన వేయరాదని కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీవోస్ ఉపాధ్యక్షుడు పొట్నూరు శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉదయ శంకర్ పాత్రో,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన సిరిపురం

**కొత్తూరు, ఫిబ్రవరి 5 (వార్త):** బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు బుధవారం కొత్తూరు మండలంలోని పలువురి కుటుంబాలను పరామర్శించారు. సిరుసువాడ గ్రామ పంచాయతీకి చెందిన బీజేపీ పార్టీ క్రియాశీలక సభ్యులు చంగళ. హిమగిరి వారి తాత గారు ఇటీవల కాలంలో స్వర్గస్తులు అయినందున వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అలాగే పారాపురం గ్రామంలో ఇటీ వల మరణించిన రాగోటి జోగారావు, లండ లచ్చుము కుటుంబాలను పారమర్శించి మరణించిన వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్ళు అర్పించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మరణించిన వారి ఆత్మ కు శాంతి చేకూరాలని దేవుణ్ణి వేడుకుంటూ అన్నివేళలా మా పార్టీ మీకు,మీ కుటుంబానికి సహాకారంగా నిలుస్తుంది అని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పాతపట్నం మండల అధ్యక్షులు పడాల షణ్ముఖ రావు,కొత్తూరు మండల అధ్యక్షులు బురాడ భాష్కరరావు,సిరిసువాడ గ్రామ సర్పంచ్ వి.పోలీనాయుడు, ఎంపీటీసీ చంగళ దివ్య, పార్టీ క్రియాశీలక సభ్యులు పొగిరి రవి,కాపల దమయంతి, యండవ రవికుమార్, పారాపురం గ్రామం బీజేపీ పార్టీ బూత్ అధ్యక్షులు యండవ తులసీ, కొత్తూరు గ్రామ బూత్ అధ్యక్షులు రేగేటి భాష్కరరావు,ఉపాధ్యక్షులు తూత శంకరరావు,స్థానిక ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్ రద్దు చేయాలి

**-కార్మిక సంఘాల నాయకుల డిమాండ్**

**-ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా**




**పలాస, ఫిబ్రవరి 5(వార్త):** కేంద్రం లోని మోడీ ప్రభుత్వం ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చేసిందిని,ఈ కోడ్ లను రాష్ట్రలు కూడా అమలు చేయాలని కేంద్రం వత్తిడి చేస్తున్నది. దీంతో కేంద్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 5 వ తేదీన దేశ వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు, సభలు జరపాలని పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా పలాస రెవిన్యూ డివిజన్ పరిధిలో గల సీఐటీయూ, ఏఐటీయూసీ, ఏఐసీసీటియు అనుబంధ కార్మికులు ఆర్డిఓ ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ముందుగా పలాస జి జే కాలేజీ జంక్షన్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి,యస్ లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ నాయకులు సి హెచ్ వేణుగోపాల్, ఏఐసీసీటీయు నాయకులు కె కామేశ్వరరావు,తదితరులు మాట్లాడుతూ కార్మికులను కార్పొరేట్లకు తాకట్టు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లు తెచ్చిందని మండిపడ్డారు. మోడీ భజన చేస్తున్న రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం కేంద్రానికి తీసిపోమని దాని అడుగుజాడల్లోనే నడుస్తూ లేబర్ కోడ్ లు రాష్ట్రంలో అమలు చేసేందుకు సిద్ధం అవుతుందని విమర్శించారు. ఇప్పటికే కార్మిక శాఖ కోరలు తీసేసి ఆశాఖ అధికారులను యజమానుల దళారులుగా మార్చేసిందని ధ్వజమేత్తారు. దీని వల్ల కార్మికులకు హక్కులు గాని, చట్టపరమైన సంక్షేమ చర్యలు గాని, అమలు కాక కట్టు బానిసలుగా కార్మికులు బతుకుతున్నారని వివరించారు. ఉన్న హక్కులు కూడా తీసేసి మరింత బానిసత్వంలోకి నెట్టెందుకే ఈ లేబర్ కోడ్ లని వివరించారు. కనీస వేతనాలు, పని గంటలు, పి యఫ్, ఇ యస్ ఐ, గ్రాడ్యూటి, బోనస్ వంటి వాటికి ఇప్పటికీ భరోసా లేకుండా చేశారని, ఇవి అమలైతే కార్మికులు మరింత దౌర్భాగ్యం అనుభవిస్తారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా లేబర్ కోడ్ లు రద్దు చేసి, కార్మిక అనుకూల విధానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఆర్డీవో ఎ ఓ కి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కె కేశవరావు, ఎన్ మోహనరావు, రైస్ మిల్లు కార్మిక సంఘం నాయకులు కె బాలకృష్ణ, బి దుర్యోధన, ఆర్ ఏకాశీ, టి లక్ష్మీనారాయణ, బి వెంకటేశం,జీడి కార్మిక సంఘం నాయకులు సి హెచ్ జానకమ్మ,జి బాలమ్మ, బి చంద్రావతి, కుసుమ ఆశ యూనియన్ నాయకులు యం లావణ్య,మంజు, రాణి, మధ్యాహ్నం భోజనం పథకం కార్మిక సంఘం నాయకులు బి శశిరేఖ, వై మనమ్మ, భారతి, హమాలీ సంఘం నాయకులు ఎ క్రిష్ణారావు,రమేష్, అంగన్వాడీ యూనియన్ నాయకులు బి సునీత, సీతామహాలక్ష్మి పాణిగ్రాహి, కాంచన, జయలక్ష్మి, రైతు సంఘం నాయకులు టీ అజయ్ కుమార్, జుత్తు సింహాచలం, కె సింహాచలం టి సన్యాసిరావు, సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం రైతులకు ఎంతో ఉపయోగం

**-ఏపీడీ శ్రీనివాస్**

**వంగర, ఫిబ్రవరి 5(వార్త):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి ఆర్థిక సంవత్సరములో నైపుణ్యము లేని వయోజనులందరికీ ప్రతి గ్రామీణ కుటుంబంలో పనిని కోరిన వారికి ఆ గ్రామీణ పరిధిలో 100 పని దినములు కనీస వేతనం వచ్చేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు ఏపిడి శ్రీనివాసరావు తెలిపారు.ఈ పనులు వల్ల దారిద్ర్య రేఖ దిగువనున్న పనివారికి పనులను కల్పించడం ద్వారా గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తిని పెంపొందింపచేసే దిశగా ప్రవేశపెట్టబడినదిగా వివరించారు. బుధవారం వంగర ఎం జీ ఎన్ ఆర్ జీ ఎస్ కార్యాలయంలో ఆయన విలేఖర్లతోమాట్లాడారు.ఈ పథకం దేశంలో ధనిక, పేద వ్యత్యాసాన్ని సాధ్యమైనంత మేరకు తగ్గించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు చెప్పారు.ఈ పనుల్లో సుమారు గా మూడవ వంతు పనులను ఆడ కూలీలకు ప్రత్యేకంగా కేటాయించి చేపించాలని వివరించారు. ప్రతీగ్రామంలో ఈ పనులు వల్ల రైతులకు ఎంతోఉపయోగంగా నీటిని కాపాడటం, వాటర్ హార్వెస్టింగ్కరువునివారణ, అడవుల పెంపకం, చెట్లు నాటడం నీటికాలవలు(మైక్రో, చిన్ననీటిపారుదల పనులు)షెడ్యూల్డ్ కులాలు, తెగలు లేదా ఆ భూమి లబ్దిదారులకున్న పొలాలకు నీటికాలవల సౌకర్యం ఏర్పాటు,ఇందులో



భూసంస్కరణల వల్ల లబ్ది పొందిన వారి భూములకు, ప్రభుత్వ పథకమైన ఇందిరా ఆవాస్ యోజన కింద భూమిని పొందిన వారికీ వర్తిస్తుందన్నారు.అంతేకాకుండా సంప్రదాయిక నీటి సంస్థల పునరుద్ధరణ(చెరువుల ఒండ్రును తొలగించడంతో సహా)భూమి అభివృద్ధివరదల నియంత్రణ, రక్షణ పనులు(నీళ్లు నిలిచిన స్థలాల్లో కాలవల ఏర్పాటుతో సహా) గ్రామాల్లో అన్నివాతావరణాల్లో వాడుకొనేలా రహదారుల ఏర్పాటు, ఈరహదార్ల నిర్మాణంలో కల్వర్టను నిర్మించడం వంటి వాటిని చేసుకోవచ్చున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనేది, గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం, పేదరికం సమస్యలను తగ్గించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంగా వివరిస్తూ,ఈ పథకం కింద, గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల వేతన ఉపాధిని కల్పిస్తారన్నారు. జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమం లో ఏపీఓ మరడాన సత్యవతి, భారతి తదితర ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546